The First Tegul Bsiweekly in Andhra Desa, Theonly Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn.) THURSDAY 29-3-1934

ఒక వారము తరువాత ప్రాతప్రతిక కోరినచొ పనికివెల పరిమితి లేదు.

సంపుటము ౮ } శా.శ. ౧౮౫౫ శ్రీభావనామసం॥ చైత్ర శు॥ ౧౪ గురువారము ౨౯-౩-౧౯౩౪ { సంచిక ౨౬

రయ్యతువారి బందోబస్తువిధానము

రైతు అర్థిస్థితి ననుసరించి పన్ను వేయబడుచున్నదా?

ఎమ్. నరసింగరావుగారు, రయ్యతు పత్రికా సంపాదకులు.

[illegible]

ఆధికముగా పన్ను విధింపబడునా?

[illegible] (Descriptive memo) [illegible]

పరిశోధక శేషము

[illegible]

మూలవృష్టిలోపము

[illegible]

భూమి మూల్యము

[illegible]

కృషికుని యాతనము

[illegible]

సారస్వతానుబంధము

మహాకవి పోతన

(ఒకరు)

మహాకవి పోతనయొక్క జీవితమును వ్రాయుటకు కవి శృంగవుని పవిత్రగ్రంథమె ప్రమాణములు. కవికాలము నాటి సాంఘిక, రాజకీయ చారిత్రిక విషయములన్నియు నంధకారబంధురమై యున్నకనిన ప్రమాదమేమియును లేదు.

ఆంధ్రకవుల చరిత్రము రచించినవారు పోతన పదునైదవ శతాబ్దారంభమున నుండినవాఁడని నిశ్చయించిరి ఇట్టి భక్తాగ్రేసరుఁడు క్రీ. శ. ౧౪౦౦ వ సంవత్సర ప్రాంతమున జనించినట్లు భాగవత పీఠికలోఁ జేర్కొనఁబడెను వీరేశలింగము పంతులుగారు, వేటూరు ప్రభాకరశాస్త్రి ప్రభృతులు క్రీ. శ. ౧౪౦౦ సంవత్సర ప్రాంతమువాఁడని నిర్ణయించిరి. వెలుగోటి సింగమనాయుని సమకాలికుఁడు.

ఇక నాఁటి భారతదేశ చారిత్రిక పరిస్థితుల, నించుక గమనించుదము. పఠానుసామ్రాజ్య మస్తమించినది. మొగలియా సామ్రాజ్యసౌధ మూలము లింకను ద్రవ్వఁబడలేదు. కాకతీయ సామ్రాజ్య మస్తమించినది; బహమని రాజ్యము లోఁ గలిసిపోయినది. విజయనగర ప్రతిభా ప్రతాపములన్నియు నింకను వన్నెకెక్కలేదు. ఇంకను సుప్రసిద్ధ సామ్రాజ్య మేదియును స్థాపింపఁబడలేదు. అంతట నంధకారము. అట్టి అంధకారములో భారతీయులు ప్రత్యేకమైన నూతన తేజమును గాంచుటకు నిరీక్షించుచుండిరి. తత్సమయమున భగవద్భక్తుఁడగు పోతనామాత్యుఁ డవతరించెను.

పోతన జన్మభూమి ఓరుగల్లు. మహారాజశ్రీ వీరేశలింగము పంతులుగారు పోతన నివాసస్థలము కడప మండలములోని ఒంటిమిట్టయని వ్రాసిరి, కాని అనంతరము తమ అభిప్రాయమును మార్చుకొనిరి. పోతన ఓరుగల్లు నివాసికాఁడని పరిశోధకు లాక్షేపించిరి. అందులకు మా రా శ్రీ పెద్దిభొట్ల వీరయ్యగారు, పోతన ఓరుగల్లువాఁడని నిరూపించుచు, „పోతనామాత్యుఁడు'' అను వ్యాసమును వ్రాసిరి ఆంధ్రకేసరి శ్రీమాన్ శేషాద్రిరమణ కవి ప్రభృతులు పోతరాజు బమ్మెర నివాసియని వ్రాయుచు, పోతన భాగవతము వ్రాసినచోటు, పోతరాజుగడ్డ, పోతరాజు దున్నినభూములు నేఁటికిని జూపెదరని పేర్కొనిరి ఆంధ్రకాశ శతకకవులచరిత్ర రచించిన మ. రా. శ్రీ. వంగూరు సుబ్బరావుగారుగూడ, పోతన ఓరుగల్లువాఁడని నిరూపించిరి.

* * * * *

ఇట్లు పోతన ఓరుగల్లు ప్రాంతములోని బమ్మెరనివాసి. ఇతని తండ్రి కేసన. తల్లిపేరు లక్కమాంబ. పుత్రుఁడు మల్లన శ్రీనాథుఁడితని బావమఱఁదియనుట. పోతన కౌండిన్యసగోత్రుఁడు. పై పేర్కొనినట్టుల శ్రీనాథుఁడు పోతన బావమఱఁది యేమైన పోతన శ్రీనాథులు సమకాలికులు.

పోతనబాల్య మెట్లుగడిచెనో తెలియకున్నది. గురుముఖమున విద్య నభ్యసించినట్లు స్పష్టపడదు. పోతన పశువులను గాయుచుండ, చిదానందయోగి యను మహాసీయుఁడు రామమంత్ర ముపదేశింప, సహజపండితుఁడయ్యెనని గాథ దీనిసత్యమెట్లున్నను పోతన పాండిత్యమంతయు స్వయంకృషిపై నాధారపడియుండెనని దీనివలన యూహింపవచ్చును.

పోతన యుక్తవయస్కుఁడయ్యెను అప్పటికే ప్రబంధములనన్నింటిని జదివెను. ఆంధ్రభాషా మతల్లి సేవఁజేయుటకై సంసిద్ధుఁడయ్యెను. నన్నయాదులు సహ ననుంపఁదలఁచెను

పోతన మొదట శివభక్తుఁడు. అనంతరము వైష్ణవమతాభిమానియయ్యెను. శ్రీరామచంద్రుఁడు భాగవతమును తెలిఁగించుటకుఁ బ్రేరేపించె; శివకేశవ ప్రసాదముచే నితని కసామాన్య కవితాధారయబ్బెను. ఒక వ్యక్తిని భక్తాగ్రేసరులగు కబీరు తుకారాములకు తుల్యుఁడౌన రెండవవైపు రామదాసు మహామానుల మిన్న.

కొంత పోతన నిరుపమాన పాండిత్యమును గమనింపుదము. ఆతఁడు సంస్కృతాంధ్ర భాషలలో సమానపండితుఁడని మహాసీయుని పద్యమువలననే గోచరమగుచున్నది.

> కొందరకు తెనుగుగుణమగు
> కొందరకును సంస్కృతంబు గుణమగు రెండుం
> గొందరకు గుణములగునే
> నందర మెప్పింతుఁ గృతుల నయ్యై యెడలన్.

„భగవద్భక్తి ప్రతిపాదనమునందు భగవద్గీతకుఁ బిమ్మట భాగవతమే లోకోత్తరమైన గ్రంథరత్నము. దానిని నాలాముసారముగఁ దెనిగింప పోతన పంజ్ఞానమ్మును, నిస్తుల మేధావిస్తృత నిరంకుశ కవితా వైభవముగల మహాకవికిఁ దప్పనొరులకసాధ్యము. సంస్కృత గ్రంథములో నుండుయంశములను స్వీకరించి ఆనంద దాయకమగు శైలి నవలంబించి, తేటతెల్లముగ నాంధ్రీకరణము నొనర్చిన మహాసీయుఁడు పోతన.

> క. పలికెడిది భాగవతమఁట
> పలికించెడివాఁడు రామభద్రుండఁట నే
> బలికిన భవహరమగునఁట
> పలికెద వేరొండుగాథ పలుకఁగ నేలా.

ఇట్టి ఉదాత్తమైన పద్యమునందలి మాత్రమున, పోతన ఆంధ్రీకరణ మెంతవఱకిట్టి పద్యముపై నాధారపడియున్నదో రసికులకే వేద్యమగును.

భాగవతము నాంధ్రీకరించుటకు సమకట్టి అంతటి కార్యమెట్లు నెఱవేరుటయని భీతిల్లుట సహజము. భారమంతయు రామభద్రునిపై మోపుట సహజము, తదనంతరము.

> సీ॥ భాగవతము తెలిసి పలుకుట చిత్రంబు
> శూలికైన దమ్మిచూలికైన

విబుధజనులవలన విన్నంత కన్నంత
తెలియవచ్చినంత దేటపఱుతు.

అని వినయ వాక్యములు పలికెను. ఇట్లు, నిస్సంకోచముగ చేయఁబూనుకొనిన కార్యము యొక్క ఘనతయు, తనశక్తి పాత్ర్యము బెంతవఱకనుకూలముగనుండునో, వచించినాఁడు.

భాగవతము నాంధ్రీకరించెను. కార్యము గట్టెక్కెను. ఇందలి గజేంద్రమోక్షము, రుక్మిణీ కళ్యాణము, కుచేలోపాఖ్యానము, మొదలగు భాగములు పోతనయొక్క భాషాతత్త్వమును వెల్లడించుచున్నవి. నారాయణ శతకము, భోగినీ దండకముల కర్తృత్వము నగూర్చి భిన్నాభిప్రాయము కలవారై యున్నారు.

ఆంధ్రపోతన శైలిని బరిశీలించుదము. సమాసములు కఠినముగా నుండును. వచనప్రవాహ మెచ్చట అడఁగునో, యూహింపలేము. రసపరిదర్శము ననుసరించి పదములువాడఁబడును. శార్దూలమును గాలిచుటకు పోతనవాడిన సమాసములు ప్రకటించెదను. ప్రక్షీయవేళాసంభూత సప్తమస్కంధ బంధురసమీరణ సంఘటితతరంగోఘ సముద్యమాన మహాబలాహకవర్గనిర్గత నిభిడనిష్ఠుర నుస్వానిర్ఘాత సంఘటితఘోష ప్రకాశమైన, మొదలగు సమాసములవలనను, సమాసములలో వాడిన పదములవలన ముఖ్యోద్దేశ మెంతవఱకు గట్టెక్కునో, యూహింపవచ్చును.

అయినను పోతన శైలి కఠినముగా నుండుననుటకు వీలులేదు.

కం॥ పడఁతీ నీవిప్పుడు మా
కడవలలోనున్న మంచి క్రొంగిన పాలా
పడు ములకు బోసి చిక్కిన
కడవలబోఁ డాసెనాఁట కలవో లేవో॥

వంటిపద్యములు సులభశైలిని జూపుచున్నాటి నాటక రంగమున ప్రేక్షకులకు బోధించుచున్నవి.

సీ॥ అఖిలంబిపై కుంభిని ధరా(?)గ్రణము
కృష్ణలవీర శరీర మహిమ
ప్రజ్వలజ్జ్వలన దీప్తజ్వాలికాజాల
జాజ్వల్యమానకేశములు మెఱయ
జండకుక్షేపించి శుండాగ్రకోదండ
సాహసప్రకోపేణ సంఘ మెప్ప
వీక్షణత్రయలోక వీక్షణాశ్లేషలోక
వీక్షణాకేశపిత్త కీర్త్యఘనుము

తే॥ గీ॥ గ్రక చక రవ కరాళ దంష్ట్రులు వెలుంగ
ఘనకపాలాస్థివనమాలికలు మదవర
నఖిలలోక భయంకరుడగుచు వీర
భద్రుడుదయించె మాటు స్ఫురద్గుణము.

ఇట్లుపోతన కవన శైలి నవలంబించుటకు సంగతసందర్భములను బాత్రలయొకట నిలుపకలవసని ఆతని ముఖ్యోద్దేశము.

పోతన కవితలో భక్తిరసము ప్రధానమైనది. చంద్రోదయమున వెన్నెలవెదజల్లబడెనాయనునట్లు భక్తాగ్రేసరుడగు కవిపుంగవుని కవనమునందు భక్తిరసము ప్రవహించు చుండును.

సీ॥ విష్ణుకీర్తనములు విననిశర్ణంబులు
గొంతెలబిలములు కువలయేశ
చక్రిపద్యంబులు చదువనిజిహ్వలు
కప్పలజిహ్వలు శారదేంద్ర
శ్రీమనోనాథు వీక్షింపనికన్నులు
కేకిపింఛాక్షులు కీర్తిచరిత
కమలాక్షుపూజకు గాని హస్తంబులు
శవముహస్తంబులు సత్యవచన

తే॥ గీ॥ హరిపదతులసిదళాల మోదరించ లేని
ముక్కు పందిముక్కు మునిచరిత్ర
గగనికమములేని గతిలేనిపదములు
పాదములపాద పటలములఘా॥

అంతియకాక

సీ॥ నారాయణునిదివ్య నామాక్షరములపై
గరగనిమనములు కఠినశిలలు
మురవైరికథలకు ముదితాశ్రులొలుకంచ
మిలితమైయుండని మేను మొద్దు
చక్రికి మ్రొక్కని జడునియూపాలమున్న
కనకకిరీటంబు గట్టిమోపు
మాధవార్పితముగా మనవిమాననిసిరి
వనమర్గచంద్రికా వైభవంబు

తే॥ గీ॥ కైటభారిభజన గలిగియుండనివాఁడు
గాలిలోనమండె కదలుదవము
కమలనాభుపరముగ నవనాన్ని బతుకు
పవిత్ర కోయలోని ప్రాణిబ్రతుకు॥

ఆమహాకవియొక్క ప్రబోధము, ఇట్టిపద్యముల వినుతించి పరీక్షింప పోతన భక్తాగ్రేసరుఁడే కాదు. దరిద్ర్య పరితో బుట్టువెనను, గొప్ప ధర్మాత్ముడని తోచుచున్నది. అంతియకాక నాఁటి పంఘసంస్కర్తయనియూహ స్పష్టమగుచున్నది. భాషాభిమానియై, దేశాభిమానియై మతాభిమానియై, జీవనయాత్రను బూర్తిచేసిన మహామహుఁడు పోతరాజు.

శా॥ లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె ప్రాణంబులున్ ఠావుల్ దప్పెను మూర్ఛవచ్చె దనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్ నీవే తప్ప నితఃపరం బెఱుంగ మన్నింపన్ దగున్ రావె యీశ్వర కావవే వరద సంరక్షింపు భద్రాత్మకా॥

మొదలుగాగల పద్యములలో భక్తియనుపదమున కెట్టి ప్రాముఖ్య మిచ్చెనని యూహించుటకే కాశము లేదు. అనంతరము, పోతన కవనమునందు శృంగారరసము మెండు అంత్యప్రాసలు హెచ్చు.

పోతన మతమునుగూర్చి యించుక చూడవలసియున్నది. ఆతడు మొదట శివభక్తుఁడు. తదనంతరము విష్ణుభక్తుఁడు.

గీ॥ చేతులారంగ శివునిఁ బూజింపఁ డేని
నోరునొవ్వంగ హరికీర్తి నుడువఁ డేని
దయయు సత్యంబు లోనుగాఁ దలఁప డేని
గలుగ నేటికిఁ దల్లుల కడుపుచేటు.

ఈపద్యము ననుసరించినచో పోతన వైదికమతావలంబియని వేద్య మగుచున్నది. అంతియకాక, విష్ణుమతము నవలంబించిన తర్వాత శివమతమును తిరస్కరించినట్లు లేదు. అద్వైతము కలవాఁడై యున్నట్లుగను దోచును.

ఇఁక కవికాల చారిత్రిక విషయముల నించుక గమనింతుము. పైఁ జెప్పినట్లుల మహాకవి సర్వజ్ఞసింగమనాయుని సంస్థానములో నుండినట్లుల ఆతనిభోగినీదండకము స్సా

స్యమిచ్చుచున్నది. శింగమనాయుడు వెంకటగిరిప్రభువు. ఇట్టి సింగమనాయుడు భాగవతమును కృతివేయుమని ప్రశ్నించినటుల, కవి నిరాకరించినటుల. యింకను పదితెరగాథలు కానవచ్చుచున్నవి.

కాని గమనింపవలసినవిషయ మియ్యది. సమకాలికులగు కవులవలె నాతడు, ఆకాలపు ప్రభువులను „ఇంద్రుడెవ్వడు? చంద్రుడెవ్వడు?" యని గొనియాడి, భారిశ్రేయించి, తన బుద్ధియూహల నన్నిటిని తుచ్ఛసుఖములకై కోలుపోయినటుల తోచదు. దేహాత్మాదిభేదజ్ఞానముచే ప్రపంచ నటనాతుర్యమును గ్రహించి స్వామి భక్తుడై తత్త్వజిజ్ఞాసకుఁడై, స్వతంత్రుడై ఆంధ్రవాఙ్మయ సౌధరాజమును నిర్మించి ఖ్యాతిపాత్రుఁడయ్యెను.

ఆంధ్రవాఙ్మయములో పోతనను కవిశ్రేష్ఠునిగా భావింపవలయును. భాషాంతరీకరణ లోపమొక్కటి యతనిని బాధించుచున్నదని నుడువుదును. అయ్యదిలోపములలో లోపము గాదు. భాషాంతరీకరణమే కష్టతరమైనకార్యము. ఒకవాక్యమును పరివర్తించుటకు [illegible],

ప్రపంచకవులనుగూర్చి విచారించుఁడు. ఇంగ్లాండులో షేక్స్పియరు (Shakespeare) జర్మనీలో గెటె (Goethe) గ్రీసులో హోమరు (Homer) పారశీకదేశములో ఫెరడోసి (Ferdusi) హిందూదేశములో కాళిదాసు ఎంత సుప్రసిద్ధ భాషాపోషకులో, పోతనకూడ నట్టి భాషామతల్లి సేవచేసిన మహనీయుడనన నతిశయోక్తి కాదు.

స్నేహలతా కవితాసంఘము

హైదరాబాదు నైజాంకాలేజిలో ప్రొఫెసరుగానున్న బ్రహ్మశ్రీ విద్వాన్ పరిశెట్టి విశ్వనాథశాస్త్రి యం. ఏ. గారు కొల్లాపురం (జటప్రోలు సంస్థానం) వచ్చినప్పుడు నైసంఘమును జూచి సభ్యులు చేయుచున్న కృషిని చిత్తగించి, భాషాసేవకై చేయఁదగు విధానంబు లనేకంబులు తెలియఁజెప్పి, సంఘసభ్యుల కెల్లరకును చక్కని హితోపదేశము చేసి, సంఘాభివృద్ధియగు మార్గంబులను గూర్చి యాదిగువపద్యములతో తమభావమును వెల్లడించిరి. ఇట్టి మహనీయులు స్వయముగవచ్చి తగు ప్రోత్సాహ మిచ్చినందులకుగాను సంఘము వారు కృతజ్ఞతను జూపుచున్నారు.

1. ఉ. ఏనిరసాంబుభోగ్యములు చేసి సుధామధురాంచితోక్తులే
వాని యనన్యశోభనము పండిత గౌరవ పక్షపాతమే
యేనిసుశీలతయు నేని నిరంతర కార్యదీక్షఁదాఁ
బూనిసమాహ్వయించెఁగనఁబోవఁగ కొల్లపురీలలామమున్.

2. ఉ. అవని సుబ్బరాయ సరసాగ్రజమిత్రుని సాధుమాన్యనే
కీర్తినిఁ గాదసంగవక లేవనిమాపని వామలాడకే
వాతనిఁజూడ రానొదకె నవ్యతకావ్య కలాపచాతురీ
చాతము నాశ్రితేందిరవిశాలవిభూతము గాంచు భాగ్యమున్.

3. ఉ. ఈపుర మందచందమాల నిట్టనివర్తన సేయఁగాదునా
మాపురులెన్నమాటమొగ దుముందనపుంగరితమౌనాఁ బెట్టెడో;
దాపునమందిభావమునె తథ్యము ఊడఁగ నాయెఱుక చి
ద్రూపము భ్రాంతమాయెమదిమదయతావహిమాన్న కుల్లనన్

4. సీ. ఏరాణి తనవీట నిర్వ్యరాలయరాజి
నిండారు భక్తిమై నిల్పియుంచె
ఏరాణి తనపేర నేపారు ద్విజాలకు
నగ్రహారము లిచ్చి యాదరించె
నెవ్వరిర్వి తనపురి నందైన వనములు
వనతటాకంబులు గట్టఁజేసె
నేలక్ష్మి తనప్రాపు నడిపెమ్మెల్ బంధముల్
వెలయఁగా నావరించిలి చెయశము-

గీ. విద్యలు వెలయించె ధర్మముల్ నియతిఁజేసె
పుత్రరత్నంబు గనఁగాంచె భూరికీర్తి
యూపె సపసంతానంబె యంగబలిమి
గాఁగ జయలక్ష్మి ప్రజలేలుగాతనతము.

గీ. కనకమునవాని యట్టివ గసిదవర్శి
యధరమున పొసచంద్రికయటుల నొప్పి
కొంగిలోయల నడుకోన కొల్లపురము
రాణి సంతానవిమలంది రక్షఁగనుత.

మిత్రప్రశంస

1. మ. కవితాకాంతయహీనభక్తి మెయి నెక్కాలమ్ము సేవకే
జవితవ్యంబని వ్యాప్తబంధమునుదా భావించుటన్ జేసియా
భువినెవ్వారలుగాంచఁబోవనిసిరుల్ పుణ్యాత్ముఁకిచ్చెఁదా
నవినాభావము నూని శోభిలుటకన్న' సుబ్బరాయాగ్రణీ!

2. ఉ. మిత్రులఁజేర్చినావు కవిమిత్రుల డెందము హత్తినావు స
త్పుత్రులఁ గాంచినావుసతిఁ బూతచరిత్రను జేసినావు సు
క్షేత్రములందుఁ గావ్యలత కీర్తముఁబాడెగఁ బెంచినావు వి
చిత్రమదేమొ తెల్పఁగదె చిత్తమువొంగెడు మిత్రసత్తమా!

3. ఉ. ఓపిసరస్వతీగరిత యొప్పెకరాంబుజ భాగ్యతంబుఁ జే
కోపిన ధీరభావమున నజ్జ్వలపావన బోధమాత్రనే
చూపుచు యూహెకక్తమున బంగరుతేజము సత్యమార్గమే
జ్ఞానఁగనోపు వాప్తులు విశుద్ధమనంబుల కీర్తి చేయఁగన్.

4. ఉ. కృష్ణకుమార మిత్రులకు నెంతయుఁజెప్పెద నొక్క
మాట మీ
కృష్ణయసారమేయయినఁ దియ్యనిపల్కుల తేటపెర్చినన్
గోష్ఠము తీవరించినను గోకకావ్యము లావిచూచినన్
జిష్ణులు మీకశోధనము జేయుసంఘము వన్నెగాంచెడిన్

5. ఉ. మీరలు మీసహోద్యరులు మేలుగనెమ్మది రాసుమంత్రమో
పారుట సాజమేకద సమంచిత సూక్తులరాపచంద్రములన్
గారవముప్పె మెచ్చుటలు గాంచఁగనోచిరి. ధన్యశైలిమీ
దారులు మోక్షమార్గములు జాపవిశేకర నైకదీక్షితుల్.

కం. శ్రీలక్ష్మీ నారాయణ
మేలుగ శంకరు నుతింప నిరాకీ తగునా
పోలవు భేదము హరిహర
లీలలకంమను దెలుపఁగ శేఖరి యొప్పెన్.

7. గీ. బాలరామాయణంబుల భవ్యతమము
నాంధ్రభాషాస్థలీ వసువంశ నవ్యోమవన
ప్రతిపక్షేశ్వరుని శుభ్రప్రసంగ గరిమ
స్నేహపాలక ప్రౌఢి విలెసిల్ల చెలిమి మెఱయ.

8. గీ. రాజ గోపాలరాయని రచనశిల్ప
రాజ గోపాలరాయని సౌజనియతి
రాజ గోపాలరాయని రమణీప్రతిభ
రాజ గోపాలసరిసాటి రమ్యచరిత.

9. కం. శ్రీనరసింహాచార్యులు
శ్రీనరసింహుని చరితకె చిత్రము హా తెఱ
మ్మాఱుగ మాధవ ధ్వనులను
ఘూనిక నౌక్యటనిలిపిరి ప్రఖ్యాలు వాగరే.

10. గీ. పరిచయము లేనిమిత్రులు పలువురుండ్రు
గాంచతు చెప్ప లేని చర్య కమనగలుగ
స్నేహలతకట్టు చిద్యంగఁ జేయుదర మె
మూత్రధారుని కరమున సూత్రముండి.

11. చ. కనినదియంతయొక్క తలకష్టమువచ్చిన వైర్యమానిదా
గనినవిభారతోద్ధులకు గన్నఁ బజెన్ని ... పెంచుచుండఁగ
బనినొనిమార్చియిచ్చెనిటు భాగ్యములక్ష్మి కటాక్షమున్న చో
దినదినము మన్ననలు ... పరిహారములే.

12. ఉ. యోగులు పూర్వకాలమున యోగమహా మహితోన్న
తిలో మహా
భోగము లంద నేర్చి వనభూముల స్వైరవిహారధీరులై
త్యాగము నేర్చియుండు విబుధావళి మెచ్చఁగ వైరిభావ మెం
తేగనకుండ జంతుతతి నిచ్చలొ యుంచుట వింటిఁ గాని నే
డెగనునింపఁగల్గినవి టెంకటి శాస్త్రులు సుందునంచుల్లో.

13. సీ. సుబ్బరాయ కవీంద్రముని సూక్ష్మబుద్ధి
లలిత గుణయుక్తి శ్రీసుహాలక్ష్మికీర్తి
సరస కవితావరిష్ఠులి సాయగరిమ
చలవ స్నేహలతాకవి సంఘ మెప్పుడు
నింపునంపును గీర్తులు పొందఁగల్గి.

14. ఉ. పెద్దలు చిన్నలుంగలరు వృద్ధులు జ్ఞానవయోవి శేషతన్
బుద్ధులు చెప్పికొంచుఁ గవిమూర్తుల మెచ్చుచుఁ బాడుకొంచు నా
విద్దియమిద్ది చూడుఁడని బింబగ్రాహమును పక్షపింపఁదా
పద్దనఁ జేర్పికొందరట శక్తినిబీకరి వ్రాసెయుచ్చితిన్.

మకాం, కొల్లాపురం.
28—10—33

సరిపెల్లి విశ్వనాథశాస్త్రి

మల్లీబజారు శాసనము

అనుమకొండ

౧ శశిశేఖరాచరణం సకలో ...
శేవర్ధన.

౨ పాటపంచాద్య విద్యాంభోజుని ప్ర
భాధ ప్రద్యోతన తపో లక్ష్మీన.

3. నందివర్ధన విద్వజ్జన మన్ననా ప్ర
కంఠీశోష కవిష్టకం శాడంబర.

౪. భూదరక్షోంబరాది వాడీనిరుదం
బద్ధసిద్ధం సకంఠస్తిక ము జన వ
నజ!

౫. హంసరు సుకవి వాగ్వైశాసని
ముఖదర్పణానం భక్తజన
లక్ష్మీ సమర్పణావిశా.

౬. గర్వచిత్ర వాటి ప్రశస్తి ప్రావహా
ద్విపశస్తి సహితం పస్తుగా
చాయ్యకారప్ప భుజ.

౭. వలియ్త్రిశవష్టి కాలే (డే) యు
మాహేశ్వర దసమ్మనవ
శ్రీమత్స్వరేశ్వర వ.........

౮. ...తధసరిపాట ప్రక్షాలనం
గొద్దయ భారాపూర్వకమను
..................."

పైశాసనము క్రొత్తగాఁ గనిపెట్టఁబడినదని వినిమాచి
పైవాక్యములు వ్రాసికొంటిమి. ఈశాసనము అనుమకొండలో
మల్లీబజారు సభిభాగా ను మన్న సందులో నొక మహమ్మదీయ
గృహాభ్యంతరమునఁగలి గడపగా వేయబడినది. తాయి పగిలిపో
యినది కొంత గోడలోనున్నది. దాని నక్కడనుండి తీసిన
గాని పూర్తి యక్షరములు బయటపడవు. దీనిని గుఱించి ముం
దు నెంకను వ్రాయవలసిన విషయములు గలవు.

ఇట్లు
సహాయ కార్యదర్శి
[ఆంధ్ర చారిత్ర పరిశోధక మండలి, ఓరుగల్లు]



స్థానిక వార్తలు

సిపాయీల అరెస్టు

మార్చి ౨౦ తారీఖునాడు ఉదయము ౧౦ గంటలప్పుడు జమీయత్ నిజామియా అనే సంబంధించిన మగ్గురు సిపాయీలు అందరును ఒకటే సైకిలు నెక్కి షాలిబండ రోడ్డులో మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహద్దర్ గారి దేవిడీకి ముందు పోవుచుండగ గొడుగు వేసికొని పోవుచున్న ఒక పరియాణీకునికి తగిలి అతడు క్రిందబడెను. క్రిందబడినవాడు అరగంటవరకు స్మృతితప్పి పడియుండెను. అతనికి నెత్తురు అధికముగా కారుచుండెను. అతడు పోలీసు స్టేషనుకు పంపబడెను. ఆదేశోద్యోగ రాజాబహద్దర్ వెంకటరామారెడ్డి (కొత్వాలుసాహెబ్)గారు పోవుచు ఆక్కడ జనమును చూచి విచారించిరి. తర్వాత క్రిందపడినవాడు ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి గొనిపోబడెను. ఈవిపత్తును కారణభూతులగు సిపాయీలు అరెస్టు చేయబడినారు.

పూనా మహిళా విశ్వవిద్యాలయము

ఈ విశ్వవిద్యాలయము ౧౯౧౬ నుండి పనిచేయుచున్నది. ఉన్నత పాఠశాల తరగతులలోను ఆంగ్లభాష నిర్బంధముగా చదువవలసియున్నను అట్టి కళాశాలలో కూడ మాతృభాషద్వారా విద్య నేర్పుటయే ఈసంస్థయొక్క ముఖ్యలక్షణము. గృహిణులనుగా తయారుచేయునట్టి విద్యయు ఇతర కళలును, మొదలగు స్త్రీలకు ప్రత్యేకముగా తగినవిషయములు నేర్పుటయు ఈసంస్థయొక్క మరియొక లక్షణము"

ఈయుద్దేశముతో ఈ విశ్వవిద్యాలయము పనిచేసి యిందరకు పూనా, బొంబాయి, బరోడా అహమ్మదాబాదుల నాలుగు కళాశాలలను స్థాపించినది. అంతేకాక పూనా, బొంబాయి, సూరతు, బరోడా అహమ్మదాబాదు మొదలగు చోట్లలో ౧౪ ఉన్నత పాఠశాలలు దీనికి కలవు. ఇంతేగాక మాధ్యమిక పాఠశాలలును ఒక ట్రెయినింగు కళాశాలయు కలవు. ఈ పాఠశాలలోను కళాశాలలలోను నాలుగు వేలగా [illegible] విశ్వవిద్యాలయముచేతనే నిర్వహింపబడుచున్నవి. తక్కిన విశ్వవిద్యాలయము వారిచే ఆమోదింపబడి కొన్ని సహాయము కూడ పొందుచున్నవి. విశ్వవిద్యాలయముయొక్క కార్యక్రమము నెట్లు జరుపవలెనని దానికొక చట్టము కలదు. ఈవిశ్వవిద్యాలయము ప్రారంభవిద్యలోను సెకండరీవిద్యలోను కళాశాలా ప్రవేశపరీక్షలోను కృతార్థులైన స్త్రీలకు ఇటులే కళాశాలలో మొదటిసంవత్సర తరగతిలోను రెండవసంవత్సర తరగతిలోను బి ఏ లోను కృతార్థులైనవారికిని పట్టములిచ్చుచున్నది. ఎమ్ ఏ బిరుదుకు బదులు పి ఎ బిరుదము లిచ్చుచున్నది. పరీక్షలు వివిధస్థలములలోను, దక్షిణ హైద్రాబాదులోను జరుగును. ఈ విశ్వవిద్యాలయమునకు సంవత్సరమునకు ౨౦ వేల రూపాయీలు ఖర్చగుచున్నవి. కన్నడము, తెలుగు, హిందీ మరాఠీ భాషలన్నిటిలోగూడ పరీక్షలు జరుపబడును.

బరోడా సంస్థానములో మహారాణీ బాలికోన్నత పాఠశాలలో సంస్థాన ప్రభుత్వమువారు కళాశాలా ప్రవేశపరీక్ష మహిళా విశ్వవిద్యాలయము వారిచేతనే జరిపించుచున్నారు. అంతేగాక సదరు విశ్వవిద్యాలయమువారు చెప్పిన ప్రకారము విద్యనుబోధించు చిరుజ్జీబాయి మహిళాపాఠశాలకు ప్రభుత్వమువారు సంవత్సరమున కయిదువేల రూపాయల సహాయము చేయుచున్నారు.

ఈ వివరము లన్నియు మార్చి ౧౧ వ తేదినాటి హైదరాబాదు బులెటిన్ పత్రికలో "ఒకవిలేఖకుడు" వ్రాసిన వ్యాసములో తెలుపబడినవి. అవ్యాసమిక్రింది పేరాతో ముగియుచున్నది —

"భారత మహిళా విశ్వవిద్యాలయమును గూర్చి చెప్పు[illegible] నిజామురాజ్యములో పనిచేయు బాలికోన్నత పాఠశాలల గూర్చి చెప్పుట ఆవశ్యకము కాదు. ౧౯౨౮-౨౯ లో ప్రారంభమైన ఈ పాఠశాలకు యిప్పటికొరెండ్లు నిండినవి. ఈ [illegible]కాలములోనే యిది గొప్ప ఉన్నతపాఠశాల అయినది. [illegible], సంగీతము, చిత్రలేఖనము, కుట్టుపని వంటపని [illegible] మొదలగువాటిని నేర్పుటకు ప్రత్యేకమైన [illegible]. ఇంగ్లీషు ద్వితీయ భాషగా నిర్బంధముగా [illegible] రెండువందలమంది చదువు[illegible] విశేషముగా వచ్చు[illegible] సంవత్సరము[illegible] ఖర్చగుచున్నది. ఇప్పు[illegible] [illegible]

పాఠశాల నేర్పరచినవారు. ఈ ధృ వ విజాంప్రభుత్వ విద్యాశాఖవారిని ద్రవ్యసహాయము చేయుమని ప్రార్థించినారు. ప్రభుత్వమువారీ విషయమై అనుకూల మగునట్లాలోచించెదరని ఆశ గలదు."

ఉద్యోగ విషయములు

హైదరాబాదు హైకోర్టువారి శిఫారసుపై దిగువ తాలూకా మున్సిఫుగు మిస్టర్ సర్ మస్త్ఖానుగారు మార్చి ౧౫ వ దినమండి ౧౯౩౦ జులై వరకునివ్వబడిరి. శెలవుతీసుకొను [illegible]వేషనరగు మిస్టర్ రాఘవేంద్రరావు బి ఏ బి ఎల్ గారు వారిస్థానమునందు పనిచేయుదురు.

నల్లగొండ జిల్లా మేజస్ట్రేటువారి శిఫారసుపై జాగీరు దారగు మిర్జా ఫత్హుల్లాఖానువారి గ్రామములగు అనంతవరం, దొన్నపల్లి కండుకూరు కల్యాణ్ కోట్బుఖ్ పేటలలో ఎవరినాక్కడగాని నీరసరచుకొనని వస్తువులను తమవశము చేసికొనుటకు అధికారమీయబడిరి.

మహారాజా సర కిషన్ప్రసాదు బహాదరుగారి జాగీరు నందు జిల్లా మేజస్ట్రేటుగు మిస్టర్ శ్రీనివాసాచారిగారి చావు వలన హైదరాబాదు హైకోర్టువారి శిఫారసుపై ఈక్రిందిమార్పులు చేయబడెను. మున్సిఫ్ మొదటితరగతి మేజస్ట్రేటును అగు హనుమంతరావుగారు జిల్లా మేజస్ట్రేటుగా పనిచేయుదురు. మదన్నారు మున్సిపు రెండవతరగతి మేజస్ట్రేటువగు మిస్టర్ అహమ్మదుహుస్సేనుగారు మొదటితరగతి మున్సిఫుగా పనిచేయుదురు. న్యాయశాస్త్ర పరీక్ష ప్యాసుఅయిన మిస్టర్ ఆలిము[illegible] తహశీల్దారుగారు మదన్నా[illegible]యొక్క మున్సిఫుగా పనిచేయుదురు.

ఆది ద్రావిడ సమితి

ఆర్డిబెహిష్తు ౨౦ వ తేదిన హైదరాబాదు కొత్వాలు అగు రాజాబహాదరు వెంకటరామారెడ్డి ఓ బి ఇ గారు ఆదిద్రావిడ సమితిని దర్శించిరి. ఆసమితియొక్క సభ్యులు అధ్యక్షుడును కొత్వాలుగారికి స్వాగతమొసగిరి. కొత్వాలుగారు అచ్చటి పాఠశాలనంతయుచూచి నిమ్నజాతి విద్యార్థుల ఉద్ధరణమునకై సమితివారు చేసిన సేవకు తమతృప్తిని కనబరచెను. మరియు కొత్వాలు అచ్చటి ఆసుపత్రిని, ఉచిత పఠనాలయమునుకూడ సందర్శించిరి.

ఈస్టుఇండ్ వెస్టు కార్పొరేషను మొకద్దమా

ఈస్టుఇండ్ వెస్టు కార్పొరేషనుయొక్క మేనేజింగు గవర్నరగు జెదీ హైదరాబాదులో అతనిచే ప్రధానప్రతినిధిగా నియమింపబడిన ఫర్జియు హైదరాబాదులో అలీముద్దీను వకీలుగారిని మోసగించిరను నేరముపై నగరపోలీసువారు మూడవనగర మేజస్ట్రేటుగారివద్ద మొకద్దమా పెట్టియున్నారు కదా! మొకద్దమావిచారణ ఆర్డిబెహిష్తు ౧౮ వ తేది ఆదివారమునాడు జరిగినపుడు జెదీపోలీసు వారితరపున సాక్షమిచ్చిన చెల్మారెడ్డి (ఖుష్యా)గారిని క్రాసుపరీక్ష చేసెను. తర్వాత జెదీపక్షము వకీలుగనున్న మహమ్మదు మీర్జాగారు ఆచెల్మారెడ్డిగారిని క్రాసుపరీక్ష (అడ్డసవాలు) చేసిరి. చెల్మారెడ్డిగారు వాటికన్నిటికి జవాబుచెప్పుటలో నేరస్థుల మోసములను గూర్చి అడిటర్లకు చెప్పియుండిరనియు నేరస్థులు ఢిల్లీలో అరెస్టుచేయబడక హైదరాబాదులో అరెస్టు చేయబడుటకు కారణము మోసము మొదట హైదరాబాదులో బయటపడుటయేననియు చెప్పిరి. ఏ ఎస్ గ్రాటన్ గారు జనరలు మేనేజరుగా నేర్పరచబడిరనియు కాని కంపెనీపనియందు ఆతృప్తి చెందుటచే చాలించుకొనిరనియు, అయితే వారింతకాలము వుద్యోగములో నుండిరనియు, వారికి నెలజీతము సరిగా యివ్వబడుచున్నదియు లేనిదియు ఆనువిషయము తనకు తెలియదనియు చెల్మారెడ్డిగారు చెప్పిరి.

మార్చి ౨౦ వ తేదినాడు జెదిఫర్జి మొకద్దమా విచారణ జరిగినపుడు మహమ్మద్ మీర్జాగారు చెల్మారెడ్డికి ఆక్షేపవాఖ్య వేసిరి. చెల్మారెడ్డిగారు సాక్ష్యము చెప్పుచు ఫర్జి అప్పుడప్పుడు సొంతముగానే (కరియొక్క ప్రతినిధిగా గాక) వ్యవహరించుచుండెననియు, జెదిడైరెక్టరను నేర్పరచుటలో వ్యాపారానుభవము లేకున్నను పలుకుబడిగలవారిని ఎన్నుకొనుపద్ధతిననలంబించుచుండెననియు ఫర్జి ఆలిముద్దీనును డైరెక్టరుగా నియమింపవలసినదని కోరగా జెది ఆక్షేపించెననియు చెప్పిరి. కోర్టువారడిగిన యొకప్రశ్నకు సమాధానమిచ్చుచు జెదీకిని ఆలీముద్దీనుకును కంపెనీవిషయములో కొన్ని ఉత్తరప్రత్యుత్తరములు జరిగెనని జెప్పెను.

అమ్మతల్లివలన మరణములు

ఉనదును హైదరాబాదు, సికింద్రాబాదులలో వ్యాపించియున్న అమ్మతల్లివలన అనేకమంది చనిపోయిరి. హైదరాబాదులో ఇదియొకభయంకరమైనవిషయముగాయున్నది. హైదరాబాదులో ౧౬౦౦ మందికిపైగా ౫౦౦ మంది చనిపోయిరి. సికింద్రాబాదులో అమ్మతల్లి ముఖ్యముగా లాలాగూడ రైల్వే లైనులలో హెచ్చుగానున్నది. ఉనుపట్ల ౧౩౦ మందికి తగిలి ౧౬౦ మంది చనిపోయిరి. అమ్మతల్లి వచ్చినవారిని ఆ చోటునుండి మార్చుట, ఇండ్లను శుభ్రపరచుట, ఇండ్లను శుభ్రపరచుట మొదలగు ముందుజాగ్రతలను ఆరోగ్యశాఖవారు చేయుచున్నారు.

టీకాలనువేయుట, ఇండ్లను శుభ్రపరచుట మొదలగు ముందు జాగ్రతలను ఆరోగ్యశాఖవారు చేయుచున్నారు. ఈసందర్భమున ప్రజలు పురపాలకసంఘము సహాయ ఆరోగ్యాధికారియగు డాక్టరు అబ్దుల్ రహీమ్ గారిని దర్శింపగా వారు ఈ ముందుజాగ్రతల నిచ్చుట అవలంబించుటకు కొద్దికష్టమగుచున్నదనియు, ఎందుకనగా ప్రజలు అమ్మతల్లి ఒకదేవతవలన కలుగుచున్నదని నమ్ముచున్నారనియు తెలిపెను.

కామకోటి పీఠాధిపతులు

కంచికామకోటి పీఠాధిపతులు హైదరాబాదు మొదలు [illegible] వచ్చి గడచిన శనివారమంతయు శ్యామరావుగారి అతిథిగా యుండిరి. సోమవారమునుదయము లక్ష్మీకేశ్వరబాగుకు వచ్చిరి. ఇప్పుడు తుల్యాభవనములో యుంటున్నారు.

హైదరాబాదులో మెనింగిటిస్

౫ గురు మెనింగిటిస్ వ్యాధిగలవారు చికిత్సకై ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి వచ్చిరి. వీరికి మెనింగిటిసువ్యాధి చాలతీవ్రముగా నుండెను. ఆసుపత్రియొక్క ఐ యమ్ ఓ విచారింపగా వారినిపరీక్షించు వారిలో మొదటివారు ఎక్కడనుండియో వచ్చినవారనియు ఆజ్వరమొకవిధమగు శీతపైత్యజ్వరమని భ్రమపడి అందరును చికిత్సకుచాల ఆలస్యముగా వచ్చినారనియు ఆరోగ్యాధికారులిప్పటికే ఈజ్వరము చికిత్సను నిర్లక్ష్యముచేయు విషయమును గూర్చియు ఈఅంటువ్యాధి కుండ చేసుకొను మార్గములనుగూర్చి ప్రకటించిరనియు తెలిపెను.

మహిషాబలి నిషేధము

ప్రభుత్వవార్తాలయము వారిట్లు తెలుపుచున్నారు —

౧౧ ఆర్డిబెహిష్తు ౧౩౪౦ ఫ నాటిదహాబకేదక్కన్ పత్రికలో మహిషాబలి నిషేధము, అనుశీర్షిక క్రింద ప్రకటింపబడినవార్త సత్యముగాదు. దేవాలయమందైనను మన్నపోతులను బలియివ్వకూడదని మతశాఖవారు నిషేధాజ్ఞ నియలేదు. ఈఆచారము నగరములోకొన్ని దేవాలయములలో కలదు. చుడీబజారు దేవాలయ విషయముగో మాత్రమే కొత్వాలు సాహెబ్గారి శిఫారసునుబట్టియు అచటి పరిస్థితులనుబట్టియు ఆలోచించినపిమ్మట మతశాఖామంత్రిగారు అచటనున్న పోతులబలిని నిషేధించినారు. ఈఆజ్ఞ అన్నిదేవాలయములకు సంబంధము.

గొల్లదానింట రూ ౧౦౦౦ ల చౌర్యము

ఆర్డిబెహిష్తు ౧౯ వ తేదినాటి రాత్రి ఉస్మానాషాహీలో ఒక గొల్లదానియింటిలో దొంగలు ప్రవేశించి రూ ౧౦౦౦ ల విలువగల నగలను దొంగిలించుకొనిపోయిరి. విచారణ జరుగుచున్నది.

హైదరాబాదు బజారు ధరలు

(... లక్ష్మీనరసయ్యా, ఉస్మాన్‌గంజ్)

24-6-1343

సరుకు			ధర
గోధుమలు		పల్లాకి	14- 8-0
బియ్యము —			
,, నానకరాంలు	కొత్తవి	,,	11- 8-0
డిటో	పాతవి	,,	13- 0-0
,, కిచిడిసాంబారులు	కొత్తవి	,,	1-15-0
డిటో	పాతవి	,,	14-12-0
,, రామసాగరాలు	కొత్తవి	,,	10- 4 0
డిటో	పాతవి	,,	11-12 0
కందులు	చిన్నవి	,,	8- 8-0
కందిపప్పు	పెద్దది	,,	13- 0-0
	చిన్నది	,,	12- 4-0
పెసలు		,,	8- 6-0
పెసలపప్పు	మొదలు	,,	14- 4-0
	వరకు	,,	14- 8-0
మినుములు		,,	6-12,0
మినప పప్పు		,,	14- 0-0
ఉలవలు		,,	4- 2-9
జొన్నలు		,,	7- 8-0
బెల్లము		,,	13- 0-0
ఎఱ్ఱచక్కెర		,,	13- 0-0
వేరుసెనగ గింజలు	చిన్నవి	,,	8- 4-0
పసుపు		,,	14- 8-0
మిరపకాయలు	మొదలు	,,	40- 0-0
	వరకు	,,	45- 0-0
చింతపండు	కొత్తది	,,	5- 8-0
	పాతది	,,	6- 0-0
వేరుశెనగనూనె	సె12॥ మొ॥		2- 2-0
	వరకు		2- 3-0
నెయ్యి	సె40కి		35- 0-0
తెల్లగడ్డలు	సె12కి		1- 2-0
ఎఱ్ఱగడ్డలు	పల్లాకి	మొదలు	4 8-0
		వరకు	5- 8-0

ముల్కీసంఘము

సాహెబ్‌జాది ప్రిన్సెస్ అహమద్ఉన్నిసా బేగం గారి యొక్కయు సాహెబ్‌జాదా నవాబ్ సలాబత్‌జా బహాదరుగారి యొక్కయు వివాహము జరుగనున్నట్లు తెలియబరచుటకై ఒకసభ గావించుటకు ముల్కీసంఘమువారు ప్రభుత్వ సమ్మతికై దరఖాస్తు పెట్టిరి. దీనికి ప్రత్యుత్తరముగా సాహెబ్‌జాదా నవాబ్ సలాబత్‌జా బహాదరువారి వివాహము సంభవించ నున్నది. సాహెబ్‌జాది ప్రిన్సెస్ అహమద్‌ఉన్నిసా బేగంగారి వివాహము ... ఆ సభ జరుపబడునని ప్రభుత్వమువారు అసభ విషయములకై వ్రాసిరి

ఫ్రీ ప్రెస్సు జర్నల్ ఎడిటర్కు పదివేలకు రు ౨౦౦ జరిమానా

మౌలానా షౌకతాలిగారు ఫ్రీప్రెస్సు జర్నలు పత్రిక యొక్క ఎడిటరగు యస్ సదానందుగారిపైనను పబ్లిషరగు డి యస్ నాదకర్ణిగారిపైనను తెచ్చిన మానసష్టపు దావాను విచారించుచున్న డి యస్ కందల్వాలా, ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు, మాడికోర్టు బొంబాయిగారు గత శుక్రవారమునాడు తీర్పుచెప్పిరి

మోపబడినవి మూడు నేరములు ౧౯౩౨ మే ౧౫ నాటి ఫ్రీప్రెస్సు జర్నలులో ఖిలాఫత్ ఆంబ్యులెన్సు బండిలో నెత్తురుమరకలుగల కత్తులుండెనట్లు ఒకవార్త ప్రకటించుట మొదటిది. రెండవదేమనగా ౧౯౩౨ మే ౩౦ నాటి ఫ్రీప్రెస్సు జర్నలులో మౌలానా షౌకతాలిగారిని "వినాశాత్మ" యని వర్ణించు అబ్దుల్ రహమాన్‌గారి వ్యాసమును "పెద్దన్నయ్యా ఇంక దోచకురాదు" అను శీర్షిక క్రింద ప్రకటించుట. సంధి కమిటీ కార్యక్రమమునుగూర్చి వేయబడిన వార్తలో షౌకతాలిగారు అచట చేయబడిన శాంతి ప్రయత్నములను దూషించినట్లు తెలుపబడెను.

మేజస్ట్రేటుగారు మొదటినేరము విషయమున మాట్లాడుచు ఫ్రీప్రెస్సుజర్నలు ప్రకటనలో ఎంతమాత్రము సత్యములేదనియు అయినను ఈ పకటనవలన ఒకవేళ ఖిలాఫత్ వాలంటీర్లయెడ అపరాధము జరిగినను షౌకతాలిగారియెడ అపరాధము జరిగినట్లు కాదనియు చెప్పి ఆ నేరము త్రోసివేసిరి. రెండవనేరమును మేజస్ట్రేటుగారు విరచించి నేరస్థులకు రూ ౨౦౦ ల అపరాధమును అది తప్పినచో మూడువారముల సాధారణఖైదును విధించిరి. మూడవనేరము ఎంతమాత్రము నేరముకాదని తీర్మానింపబడెను.

దావా చరిత్ర

౧౯౩౨ వ సంవత్సరము మే నెలలో బొంబాయిలో హిందూ ముసల్మానులకు జరిగిన కలహములను గూర్చి ఫ్రీప్రెస్సు బులెటిను పత్రికలోను ఫ్రీప్రెస్సు జర్నలులోను కొన్నిప్రకటనలవలన తనకు అపకీర్తి కలిగినదని షౌకతాలిగారు దావా వేసిరి. దావా ౧౯౩౨ జూను ౧౫వ తేదివాదు వేయబడెను. అదిమొదలు ౨౨ నెలలు విచారణ నడచెను. మొట్టమొదట షౌకతాలి యూరపు అమెరికా దేశములలో సంచారము చేయుచుండుటవలన విచారణ పలుమారులు వాయిదాలు వేయ

బడెను. ... విచారణ ... ప్రారంభమయ్యెను ... తీర్పు ... సాక్ష్యము ... ౧౮౦ ... కాగితములు ...

బొంబాయి రాష్ట్రము

ప్రాథమిక పాఠశాలలు తగ్గుట

౧౯౩౨-౩౩ వార్షిక నివేదిక

రాజధానిలో విద్యాభివృద్ధినిగూర్చి ౧౯౩౨-౩౩ సంవత్సరపు నివేదిక ప్రచురమైనది. అందు దుష్కర ... బలమైయున్న ... విద్యార్థులసంఖ్య వృద్ధియైనది. ౭౩౫౦ మంది యెక్కువగా చేరిరి. ... ప్రభుత్వమువారు ... ప్రాథమిక పాఠశాలలలో ౧౨౩౩ తగ్గినవి. ... నల్లారా ... కోరగా మంది తగ్గిరి ... స్త్రీవిద్య అభిముఖముగానే యున్నది. హీనజాతులవిద్య ... వారి ప్రత్యేకకారణము ... మంది హీనజాతి విద్యార్థులు తగ్గిపోయిరి. ... జాతులవారి విద్యాభివృద్ధికై ప్రత్యేక సౌకర్యములు ... విద్యావ్యయమును ప్రభుత్వమువారు ౧౩౪ లక్షలు తగ్గించినను విద్యఅంతగా తగ్గలేదని ప్రభుత్వము సంతృప్తి చెందుచున్నది

కాంగ్రెసు స్థితి

కాంగ్రెసునాయకులు కొందరు యీనెల ... ఢిల్లీలో సభచేయుచున్నారని వదంతి బయలుదేరినది. ఒకసారి సభచేయుచున్నారనియు మరియొకసారి మానుకొన్నారనియు వదంతి యీ అభిప్రాయము మారదనియు వినబడుచుండెను. ప్రస్తుతము దేశమునందలి రాజకీయస్థితి డోలాయమానముగా నున్నట్లు తెల్పును. ౧౯౩౪ ఫిబ్రవరి ఆఖరువరకు శాసనోల్లంఘనముచే శిక్ష ననుభవించుచున్నవారి సంఖ్య ౧౯౩౪ జనవరి ఆఖరు లోకంటె ౩౨౨ మంది తక్కువ

సంస్థానవార్తలు

మహారాజ సింధియా సోదరి మరణము

గ్వాలియరు మహారాజు సింధియా సోదరియగు శాం[illegible] రాణీ సాహెబా గారు మార్చి ౧౫ వ తేదికి ముందు శనివారము అకోల్కోట యువరాజుకు తన భర్తతో గూడ షికారు కు వెళ్లియుండగా మోటారు ప్రమాదము సంభవించెను. రాణీ గారికి తీవ్రమైన గాయములు తగులుటచే ఆమెగారు మార్చి ౧౫ వ తేదీన అకోల్కోటలో మృతినొందిరి. ఆమె భర్తకు కూడ గాయములు తగిలెను. ఈమెకు ఫిబ్రవరి ౨౨ వ తేదీన వివాహము జరిగెను.

ఈమధ్య మోటారు ప్రమాదముచే మరణించిన అకోల్కోట యువరాణీయును కమలరాజా గారి తమ్ములను అలహాబాదుకు తీసుకపోయి గంగా యమునల కలియుచోట వాటిని [illegible] కలిపిరి. ఆ సమయమున ఉత్సవముతో గూడ పోయిన [illegible] తేజబహాదురు సప్రూ గారును ఈశ్వరశరణ గారును, భగవాన్ షాహీ గార్లును గలరు.

బెంగుళూరు మునిసిపాలిటీ ఖద్దరు అభిమానము

బెంగుళూరు మునిసిపలు కౌన్సిలువారు ఇటీవల [illegible] గారి అధ్యక్షతక్రింద సమావేశమై మునిసిపాలిటీ లో పనిచేయు చపరాసీలకు [illegible] ఖద్దరు యూనిఫారములు [illegible] సకల ఖద్దరు [illegible] తీర్మానించిరి. ఈ సూట్లు ప్రభుత్వమువారి చేనేతపరిశ్రమ [illegible] ఖద్దరు కేంద్రము నుంచి కొనబడును.

కాశ్మీరమునకు కరాచీ జట్లు

కరాచీలోని కొందరు ముసల్మానువారు సమావేశమై కాశ్మీర సంస్థానమునకు జట్లులను పంప తీర్మానించిరి. వీరి కిదివరకు ఒక జట్టును కాశ్మీరమునకు పంపియుండిరి. కాని అది అరెస్టు చేయబడెను.

స్త్రీలకు జాత్ సంస్థాన మహారాణీ సాహెబాగారి ఉపదేశము

బొంబాయిలో భారత మహిళా జాతీయ సమితివారి కృషిచేసిన చిత్రకళలయొక్కయు చేతిపనులయొక్కయు ప్రదర్శనమునందు జాత్ సంస్థాన మహారాణీ సాహెబాగారు ప్రారంభోత్సవమును జరుపు సందర్భమున ఉపన్యసించిరి. స్త్రీలకు సహజమైన కళాభిమానమును తగిన సౌకర్యముల నేర్పరచి పెంపొందించుట మనవిధి. కవిత లేని [illegible] ఏర్పడవలసినవారి పరిశ్రమచేకూరు అయినను [illegible] విద్యయు, శిక్షణయు ఆవశ్యకరమైనవి. [illegible] రంగులువేయుట, రాటపై నెక్కుట, సంగీతము సాహిత్యము — వీటిలో దేని సంకేతములలో నైనను సరే పాండిత్యము సంపాదించుటకు కొంత సమయము అవసరము అని ఉపన్యాసము నిచ్చుచు ఇండియా [illegible] సాంఘికముగాను రాజకీయముగాను అధికముగా త్వరత్వరగా వృద్ధిగాంచుచున్నది. భారతీయ స్త్రీలు మేల్కొనియున్నారు. తమదేశము అన్నివిధముల అభివృద్ధిగాంచుటకు వారు [illegible] చేయవలసిన దంతయు ఉపయోగించుకొని పనిచేయుదురని నేను హృదయపూర్వకముగా కోరుచున్నాను.

భోపాలు హిందువుల మొఱ

భోపాలు సంస్థానములోని హిందూప్రజల ప్రతినిధుల సంఘమువారు వివాహము నైన హిందూ స్త్రీల నిర్బంధములలో నికి మారుటను నిషేధించుటకును, ఒకవేళ అట్టిమార్పు జరిగినచో పిల్లల తల్లిదండ్రులను మంచిచేయబడునట్లు చేయుటకును శాసనము గావించుమని ప్రభుత్వమువారిని ప్రార్థించుచు ఒక అర్జీని నవాబ్ సాహెబ్ గారికి పంపిరి.

౧౮ వ ఏండ్లకు పెన్షను

మైసూరు ప్రభుత్వముచారు పెన్షను మొత్తములను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నిర్ణయించి [illegible] సందర్భములలో ఏబదియేండ్లకే [illegible] పంపవలసినదని ఆజ్ఞాపించినారు.

[illegible] మహారాజుగారి ఝారా

[illegible] మహారాజా [illegible] పేరిట [illegible] ఆదేశించి [illegible] [illegible] ౧౯౦౦

వంకానర్ సంస్థానములో బాల్యవివాహ నిషేధము

కథియవారులోని వంకానర్ సంస్థానములో ౧౮ ఏండ్లలోపుగా పురుషులయొక్కయు ౧౪ ఏండ్ల లోపుగా స్త్రీలయొక్కయు వివాహముల నిషేధించుట కొకచట్టము గావింపబడినది. దీని నతిక్రమించినవారికి రూ ౧౦౦ ల జుల్మానా విధింపబడును.

కపుర్తలాలో శాసనోల్లంఘనపు బెదరింపు

అపార్త నిరాధారమని తెలియుట

మార్చి ౨౩ వరకును శిక్కులును హిందువులును మొత్తము ౧౩ మంది అరెస్టు చేయబడిరి. గురుకౌబదారులగు శిక్కు హిందువులు ఇప్పటికి ౧౧ రోజులక్రింద ప్రారంభించిన హర్తాళము ఇంకను జరుగుచున్నది. ముసల్మానులొక సభచేసిరి. అందులో చౌదరి అబ్దుల్ అజీజుగారు హిందూ ముసల్మాను ఆందోళనలో భూమి అన్యాక్రాంతము చేయు చట్టమునందు మార్పులు చేయుచో శాసనోల్లంఘనము చేయవలయునని హెచ్చరించిరి.

అసోసియేటెడు ప్రెసువారు చౌదరి అబ్దుల్ అజీజుగారి శాసనోల్లంఘన ప్రబోధ విషయమును గూర్చి సమ్మకమైనవారిని విచారించగా ఈవార్త వట్టిదనియు భూమిని అన్యాక్రాంత మొనర్చుటను గూర్చిన చట్టమునందు ప్రభుత్వమువారు గాని సంస్థానమువారుగాని ఏమార్పును చేయదలచుకొనలేదనియు, అందువలన శాసనోల్లంఘనమును కవకాశములేదనియు తెలిసినది. మహారాజాగారు పరిహారములనుండి వచ్చినతరువాత బీదశిక్కులుపాయి కొరకు ఋణపడిన భాకీలవిషయమునందొక మఖ్యపకటన చేయబడునినియు తెలిసినది. అరెస్టయినవారిలో ౫౦ మంది విడిచిపెట్టబడిరి. మార్చి మార్చి ౨౩ వ తేదీవాడ్లో ౨౪ వ తేదీవాడ్లో ఆలోచించబడుననియు తెలిసినది.

బెంగుళూరు సివిలు, మిలిటరీ స్టేషను అప్పగింత

దీని నాలోచించుటకై ఢిల్లీలోసభ

బెంగుళూరులో సివిలు మిలిటరీ స్టేషనందు ప్రదేశములో జనసంఖ్య 1 30 000 అందులో మిలిటరీజనసంఖ్య 8 000 మాత్రమే. ఆంగ్లో ఇండియనులు సుమారు 5 000 మంది కలరు. ఈ ప్రదేశమును తమకు అప్పగింపవలసినదని మైసూరు ప్రభుత్వమువారు చిరకాలమునుండి కోరుచున్నారు. ఇప్పుడు బెంగుళూరు నగరము మైసూరు ప్రభుత్వమువారి వశమందే యున్నను సివిలు మిలిటరీ స్టేషను బ్రిటిషు ఇండియా ప్రభుత్వమువారి వశమునందున్నది. ఇప్పుడు స్టేషను అప్పగింత విషయమై క్రొత్తఢిల్లీలో మైసూరు దివాను సర్ మిర్జాయిస్మాయిల్ గారును మైసూరు బ్రిటిషు రెసిడెంటును కర్నలు ఫీల్డుగారును బెంగుళూరులోని దక్షిణజిల్లాల కమాండింగు ఆఫీసరగు మేజరు జనరలు న్యూమార్కు గారును ఇండియా ప్రభుత్వమువారితో సంప్రదించుచున్నారు. శుక్రవారము మార్చి 23 వ తేది సంప్రదింపులు ప్రారంభమయ్యెను. ఇంకను సంప్రదింపులు పూర్తికాలేదు. ఇప్పటిలో అంత్యపరిష్కారమగునట్లు గుపడదు. కారణమేమనగా ఇక్కడ ఏమి తీర్మానించుకొన్నను దానిని యిండియా ప్రభుత్వమువారు లండనులో యిండియా మంత్రిగారికి తెలియజేసి వారి ఆమోదమును పడయవలసి యున్నది.

ఇప్పుడు సివిలు మిలిటరీ స్టేషనులో నుండువారలు బెంగుళూరు నగరవాసులకంటె రెండింతలు పన్నులు చెల్లింపవలసి వచ్చుచున్నది. మరియు వారు మైసూరు శాసనసభలో తమతరఫున కొందరు ప్రతినిధుల నేర్పాటు చేసికొనుటకును మైసూరు చట్టముప్రకారము పరిపాలింపబడుటకును ఎక్కువగా అభిలషించుచున్నారు.

సివిలు మిలిటరీ స్టేషను యిప్పటి యేర్పాట్ల ప్రకారము మంచిఉపవలన నివసించు నగరములలో నివసించువారికి [illegible] సివిలు మిలిటరీ స్టేషనులో అధికారులకు పింఛను [illegible] జీతము తమకు గౌరవనీయ కోరవచ్చుననియు ఆ స్టేషను మైసూరు సర్కారువారికి ఇచ్చివేయుటవలన అవేయును తప్పులేనియు మైసూరు ప్రభుత్వము వారి యొక వాదము.

నేపాళ రాజవంశీయుల అరెస్టు

నేపాళ రాజ్యములో రాజవంశమునకు చెందిన [illegible] సుప్రసిద్ధములైన [illegible] కొన్ని పత్రికలవలను [illegible] మున కొందరు అరెస్టు చేయబడి నేపాళరాజ్యమునకు ప్రభావ

నగరమునకు ఢిల్లీనుండి పంపివేయబడిరనియు తెలియుచున్నది. ఈవార్త ఇంకను ప్రచురపరుపబడలేదు. అరెస్టు చేయబడినవ్యక్తులు ఇప్పుడు రాజ్యమేలుచున్న రాణా కుటుంబమునకు చెందినవారేయట. కాని జమలుకుటుంబమందు [illegible] సంతతివారు కొరకు వీరు మహారాజస్థాన పదమునకు వారసత్వమును మార్చుటకు కుట్రలు చేయుచుండుటచే తరిమి వేయబడిరని చెప్పుచున్నారు.

సి. పి. రామస్వామయ్యరు కాశ్మీర రాజ్యాంగమును జేయుట

కాశ్మీర రాజ్యాంగము చిత్తు చట్టమును తయారుచేసి సి పి రామస్వామయ్యరు గారు ఢిల్లీనుండి తిరిగివెడలిపోయిరి. మంత్రివర్గమును గూర్చియు శాసనసభను గూర్చియు గూడ ఈరాజ్యాంగములో ఏర్పాట్లు గలవట. త్వరలోనే ఇది అమలుకు వచ్చునట.

భోపాలులో అరెస్టుల వలన అలజడి

భోపాలు సంస్థానములో ప్రజా మహాసభయొక్క అధ్యక్షుడును ఒక పబ్లిషరును, ఒక ఎడిటరును, ఒక ముద్రాలయాధిపతియు — వీరికి జామీనుపై విడుదలకు అనుమతుల వారంటు అందజేయబడెను. కొందటి యువపురుషు జామీను చూపుటకు నిరాకరించుటచే ఆరెస్టు చేయబడిరి. అక్కడ యిరువురు జామీనుపై విడుదలచేయబడిరి. అరెస్టు చేయబడినవారు రెండుమైళ్లు దూరమునున్న జైలుకు కాలిపై నడిపించుకొనిపోబడిరి. మిత్రులును అభిమానులును పలువురు త్రోవపొడుగునను వారికి పూలమాలలువేసి అభినందించిరి. ఈఅరెస్టులవలన భోపాలులో పట్టణము అలజడిగా నున్నది.

కొచ్చిన్ శాసనసభ

కొచ్చిన్ సంస్థాన శాసనసభ మార్చి ౧౫ వ తేది సమావేశమయ్యెను. ప్రథమమున మంజూరీ చేయబడిన ద్రవ్యముకన్నకూడా అధికముగా కావలసియుండిన గ్రాంటు మంజూరి కోరబడెను. ఇప్పటి ఆర్థిక పరిస్థితిని తిలకించుటకై పట్టణములలో ఇంటిపన్నుమీది పెనూనిక ఋణముల నివ్వవలసినదని ఒక తీర్మానము ప్రతిపాదించబడెను. ఈవిషయము నాలోచించుమని రెవిన్యూసభ్యుడు వాగ్దానము చేసెను. ఆ మేరకు నాకొచ్చిన సంస్థాన రాజకుటుంబమువారి మోటారుకార్లకు మునిసిపలు పన్ను చెల్లించవలసినదని ఒక చట్టము ప్రతిపాదించిరి. అది ఆమోదింపబడెను. మార్చి ౧౬ వ తేదినాటి సమావేశములో అస్పృశ్య జాతీయులనుకూడ ఆసంఘము లోనికి చేర్చవలయునని ఒక తీర్మానము ప్రతిపాదింపబడెను. అది ఆమోదింపబడెను. భూమిశిస్తులో రూపాయకు రెండణాలవంతున మాఫీని కోరుచు ఒక తీర్మానము తేబడగా ప్రభుత్వసభ్యుడు ఆయవ్యయ పత్రము తయారగువరకు ఈసమస్యను పరిష్కరించుటకు వీలు లేదని చెప్పిరి.

౨౪ వ తేదినాటి సమావేశములో ప్రభుత్వమువారు క్రైస్తవయువజన సంఘమువారి పద్ధతులప్రకారముగాని భారత సేవకసంఘమువారి పద్ధతులప్రకారముగాని గ్రామోద్ధరణ కార్యములను చేయాలసినదని తీర్మాన మామోదింపబడెను. సంస్థానములో గృహ పరిశ్రమలను అభివృద్ధిచేయవలయునను తీర్మానముగూడ ఒకటి ఆమోదింపబడెను. రాజప్రతినిధిగారు సంస్థానమునకువచ్చినప్పుడు ౧౪ వ మహారాజాగారు యిచ్చియుండిన ౬ లక్షల రూపాయల విరాళమును యేవిధముగా వుపయోగించవలెనని నిర్ణయించుటకు వుపసంఘమొకటి యేర్పరుపబడెను.

ఆంధ్ర గ్రంథమండలి

మారీస్ పేట, తెనాలి

స్థాపితము 1928

రాబోవుచున్నది పీఠికాలఘువివరణసహితశ్రీమదాంధ్ర మహాభారతము, శాంతిపర్వము

క్రౌను సైజు పూర్తి క్యాలికో, మూడు భాగములు

	భాగం॥ 1 కి	మొత్తం భాగాల్కు
చందాదారులకు	0-11-0	2-0-0
యితరులకు	1-0-0	2-8-0
లైబ్రరీలకు	2-4-0	2-4-0

వి. పి. ఛార్జీలు ప్రత్యేకము.

వివరములకు —

కె. ఎ. డి. ప్రసాదరావు బి. ఎ.

ప్రొప్రయిటరు

వింతలు విశేషములు

పొరపాటున కిరసనాయిలు త్రాగుట

టాంగ్గ్లోస్టరుషైర్ క్వార్టర్సులో నూతన్ మైంగ్ అను వారి చిన్న బిడ్డ బాలిక పొరపాటున కిరసనాయిలు త్రాగినందున మార్చి ౧౩వ తేదిరాత్రి జనరలు ఆసుపత్రికి కొంపోబడెను. అప్పుడే శస్త్రచికిత్స జరుగు సమయమున ఆబాలిక చనిపోయెను.

దయ్యము యొక్క వింతచేష్టలు

మంగుళూరులో కాపురముండు స్పెషలు రిజర్వు మ్యాజిస్ట్రేటు నివసించు బంగళాలోనొక దయ్యమున్నదట. అది ఆచ్చటి వస్తువులను కనబడకుండ చేయుటయేగాక ట్రంకులలోని వస్త్రములను బయటకు చింపివేయుట. అది వారి వైపునకు రాళ్లను విసరుట మొదలగు నానావిధ చేష్టలు చేయుచున్నది. ఒకనాడు మేజిస్ట్రేటుగారు ప్రయాణముగా సిద్ధము చేసుకొనుచుండగా అది వారిని ఆవేశించెను. వారు ఆకృతితో తనగొంతు కోసుకొనబోగా ఒక బంట్రోతు కత్తిని లాగివేసెను. అప్పుడప్పుడు పోలీసులు ఇంటిచుట్టును కాపుదలయుంచిరట.

ప్రపంచములో దృగ్గోచరమగు పదార్థముల నంతను చిన్నచిన్న గోళీలుగ చేసి ఒక ప్రదేశమున చేర్చి పరిశోధించిన యెడల ప్రతి రెండుగోళీలకును మధ్యనుండు దూరము ౨౦౦ మైళ్లు.

రిక్షావారి సమ్మె

చీనాలోని చింకియాంగ్ అను పట్టణములో మోటారు బస్సులను ప్రవేశపెట్టినందుకు రిక్షావారు తమ అసమ్మతిని తెలియజేయుటకై సమ్మె కట్టిరి.

ఇది మొదలుకొని జపానువారికిని ఇతరులకు మధ్య పుట్టెడు యుద్ధములను సూచించు జపాను ప్రకటనలు చాలకఠినముగా నిరోధింపబడునని జపాను ప్రభుత్వ నాయకులు వార్తపత్రికలను హెచ్చరించిరి.

బందరులో బాలిక ఆనుపలేడు తనసమస్త విద్యాప్రయత్నములు జ్యోతిశ్శాస్త్రము తెలియుననియు తనకు త్వరలో జరుగబోవు వివాహకాలము కనుగొనుటకు మంచి సాధనము కలదనియు గుంటూరు ఆంధ్రా క్రిశ్చియను కాలేజీ లెక్చరరుగా ఉండి ఇటీవలనే రాజీనామా ఇచ్చి ఆ లెక్చరరు మూల్యము ౧౫౦౦లు వదలించెనట. అతనిపై న్యాయస్థానములో ఫిర్యాదు చేయబడినది.

పశ్చిమ ఇంగ్లండులో ౧౯౧౧లో టప్పాలో వేయబడిన ౧౩ జాబులు యిప్పుడు ఎవరి గాదెల క్రింద కనబడినవి. ఆ జాబులు బట్వాడా చేయబడిన రిజిష్టరు కచేరీగా అందులో కనబడెనట. పోస్టుమాస్టరు జనరలుగారు క్షమాపణ వేడుకొనుచు బట్వాడా చేయించెను.

శాన్వస్టు ద్వీపము ౧౯౧౬ నుండి ఆ ప్రదేశపర్యాయాలు మాయమగుచు మరల కనబడుచు ఉన్నది. చార్టులో (పటములో) దానిని ఎక్కడ మార్చవలసినది ఇప్పటికిని సందేహమే.

జర్మనీ దేశపు శాసనసభవారు వివాహము చేసికొనదలచువారిందరు తమకు సుఖజాడ్యము లేదనియు లేదని వైద్యునినుండి సర్టిఫికేటు చూపించి అనుమతిని ముందుగా పొందవలెనను చట్టమును ఆమోదించిరి. దరిద్రులు ఈ సర్టిఫికేటుకై డబ్బు చెల్లింపవలసిన అవసరములేదు. ఈ చట్టమే సుఖజాడ్యములు కలవారు అసంగత తెలియజేసి చికిత్సను పొందవలెనని విధివేర్పరచినది.

కోర్టులో గాడిదెల ఊరేగింపు

పదిగాడిదెల దొంగతనము నేరారోపణ మోకద్దమాలో అబ్దుల్ ఊద్ అనువాని కూడ చేరవేసిరట. అతని విచారణ జరుగునప్పుడు ఢిల్లీ కోర్టులో నుండా పది గాడిదెలు ఊరేగింపబడెను.

గడ్డంమీసములతో పుట్టినబాలుడు

పోరట్ గ్రామములో పూర్తిగా దంతములను, గడ్డము మీసములతోను శరీరమంతయు వెంట్రుకలతోను బాలుడొకడు పుట్టినాడు. ఈబాలుడు అడిగిన ప్రశ్నలకు కళ్లు టకీని సమాధానము చెప్పును. పాలను మాత్రమే త్రాగును. జనులు ఈశిశువును భగవదవతారమని తలచి వేలకొలదిగా చుట్టుపక్కల ప్రాంతములనుండి వచ్చి చూచుచున్నారు.

మరియొక వింతశిశువు

కరాచీలో ఒక స్త్రీయొక్క కొన్ని రోజుల క్రిందట మనుష్యుడొకడు పుట్టినాడు. అశిశువును చూచిన వైద్యులందరు ఇదేమి

వింతయని ఆశ్చర్యపడుచున్నారు. ఆశిశువు యొక్క కడుపు భాగము కండలేక అంతయు పైకి కనబడునట్లుగా సుందరమైన బ్రహ్మకాంతితో నిండియున్నది. శిశువు తలకొన నొసలుపై యొక అర్ధచంద్రాకారము వున్నది. ఆశిశువును చూడగానే భక్తియుతము చేయ్యవలెనని తప్పించుకొనిపోయెను. తర్వాత ఆమె ఆశిశువును చూడనియ్యలేదు. శిశువు పాలను త్రాగియుండి రెండురోజులు గ్రాత మరణించెను.

కోతిపీనుగునకు ఊరేగింపు

తిరుపతిలో జనులందరు ప్రేమించుచుండిన యొక కోతి మరణించగా దాని పీనుగును జనులు అలంకారయుక్తముగ ఒక పల్లకిలో కూర్చుండబెట్టి మేళతాళములతో ఊరేగించిరట.

పోలీసులను దొంగలని కొట్టుట

మార్చి ౨౨వ తారీఖు సోమవారం మధ్యరాత్రి నాలుగు గంటలకు కలకత్తాకు ఉత్తర ప్రాంతములో బెల్ఘరియాలో నివసించువారు ౩ పోలీసు జవానులు ఒక హెడ్ జవాను కలిసి పాపురముచేయగా బందిపోటు దొంగలని భ్రమించి వారిపై బడి కొట్టుట. ఆపోలీసువారు సాదా దుస్తులతో నుండుట భ్రమకు మూలమయి దెబ్బలు తిని గూండాలని వెదకబోయి అతనిని కలకత్తాలో కనిపెట్టి అతనిని పట్టుకొనుటకై వెంబడించగా అతడు ఆగూండా పరుగెత్తి పరుగెత్తి ఒక రైలుగోడ్డు దాటునప్పుడు క్రిందబడెను. వెంటనే గూండా అరుపులతో దొంగలు తనపైబడినట్లు సహాయమునకై అరచెను. ఆ ప్రాంతవాసులు వచ్చి పోలీసులపైబడి కొట్టుటచే యిద్దరికి గాయములు తగిలినందున వారు ఆస్పత్రికి గొనిపోబడవలెనని పోలీసువారు తామెవరమో చెప్పుకొనినను జనులు నమ్మక కొట్టిరి.

ఈ గూండా పోయిన ఎవరి అధికారులు ఆ రిపోర్టుచేయబడినది. కాని పోలీసు స్టేషనుకు పోవునప్పుడు అతడు ప్రధాన పోలీసు కానిస్టేబులును కత్తితో పొడిచి తప్పించుకొని పోయెను.

ఫెడరేషనులో చేరుసంస్థానములేవి?

పెజి క్రాఫ్టుహోర్ గార్డ్నర్ వాదము

నరేంద్రమండలియొక్క ప్రస్తుతాధ్యక్షుడును, విరికిముందు అధ్యక్షులుగ నుండినవారును ఫెడరల్ రాజ్యాంగమునకు యిష్టపడియుండలేదనియు అటుచేయుటలో వారు సంస్థానాధిపతుల ఎక్కువమంది అభిప్రాయము తెలిపిరనియు పెజి క్రాఫ్టు దొరగారు పత్రికలలో వ్యాసము నొకదానిని వ్రాసియుండిరి. ఈ వార్తలను బుజువుపరచవలసి యుండునని మహారాజుగారు కోరగా పెజి క్రాఫ్టుగారు జంగా సాహెబు (జమ్ముగఢ్ సంస్థానాధిపుడు) గారి కడపటి ఉపన్యాసమును పేర్కొనిరి. పాటియాలా మహారాజుగారు ప్రకటించిన కొన్ని అభిప్రాయములను, సర్ అక్బర్ హైదరి, రాజాబహాదర్ కృష్ణమాచారియర్, మనుభాయి మెహతాగారు ప్రకటించిన విషయములుగూడ ఈసందర్భమునందే ఉదహరింపబడెను.

హైదరాబాదు నిజాము బరోడాసంస్థానముల మంత్రులగు సైనారు ఫెడరల్ రాజ్యాంగమునకు ఒప్పుకొనుచూనే

యున్నారనిరి. సరోజ్ నాయుడు, మహారాజుగారు, క్రాఫ్టుగారు రాజాబహదూర్ కృష్ణమాచారిగారిని అదేవిధముగా ప్రస్తావించి యొందరెవరు వ్రాసిరి. అయినను పెజిక్రాఫ్టుగారు వారి విషయమై భాగములు ఎవరెవరు ఉదహరించలేదని చెప్పవలసి వచ్చెనని అది తెలిసికొనుట యుక్తమనియు, రాజాబహదూర్ కృష్ణమాచారిగారు ఫెడరేషను కొరకు పెట్టు పాటుపడిన విషయమును ఎరుగనివారు లేరనియు మహారాజు అభిప్రాయపడిరి.

ఈవిధము పెజి క్రాఫ్టుగారికి సంస్థానాధిపతులకు ఫెడరల్ విధానమున్ను ఇష్టము లేదనియు, బరోడా, బికనీరు, పాటియాలా, హైదరాబాదు సంస్థానములు నిజముగా ఫెడరేషనుకు అనుకూలములుగానే సమ్మతినియు చ్చిరి. అవాస్తవములు వ్రాసిరనుట ఉత్తరప్రత్యుత్తరములను బట్టి జరిగెను. అవాదమునియందు ఇప్పుడు అందరిముందు బహిరంగముగా ప్రకటింపబడినది.

ఒకసందర్భములో చెప్పినమాటలను అసందర్భముగ దీసి వేరుచేసి పేర్కొనుటచే విపరీతాభిప్రాయము కలిగినదనియు, పాటియాలా మహారాజుగారు పెజిక్రాఫ్టు తమ అభిప్రాయ సిద్ధికి గరిష్ఠ బాగా గనవేసినాడని పలుమార్లు వార్త అసలు సంగతిని చెప్పవలెనియు పోయిగారు వాదించుచున్నారు. అతంతలో పాటియాలా మహారాజుగారు ఫెడరేషను విషయములో తమకుగల అభిప్రాయమును గూర్చి వ్యాఖ్యానించియున్న అపత్యము తమ ఆశ్చర్యము చెల్లుచు విపరీతాభిప్రాయములను వింటనే ఖండింపవలసినదగ కోరిరి. ఫెడరేషనువల్ల బ్రిటిషు ప్రభుత్వంలో ఎడతెగని అంకితము, స్థిరమైన కేంద్రప్రభుత్వమున్ను, సామ్రాజ్య క్షేమమున్ను, సంస్థానముల క్షేమమును రక్షించుటకు కొన్ని ప్రజా అధికారముల మినహాయింపులును ఇండియాకే అనుకూలమైనవనియు అతంతలో గలదు.

హైదరాబాదు, బరోడా, బికనీరు మంత్రులు ఫెడరేషనుకు అనుకూలముగ నుండుటచే వారిపేర్లను పేర్కొంటిననియు, అందుచేతనే వారిని సెలెక్టు కమిటీలో పాల్గొనుటకు ఆహ్వానించిరనియు, సెలెక్టు కమిటీలో ఫెడరేషనుకు అనుకూలురే యుండిరనియు పెజి క్రాఫ్టుగారు మహారాజుగారి కడపటి లేఖకు ప్రత్యుత్తరమిచ్చిరి.

సంస్థాన ప్రతినిధులు సమర్పించిన ప్రకటనలలో శ్వేతపత్రము నకు ప్రతికూలముగ ఎన్నియో సూచనలు, మినహాయింపులు గలవనిరి. పాటియాలా మహారాజు గతనెలలో ఇచ్చినటువంటి శ్వేతపత్రమునకు ప్రతికూలముగ నున్నదనిరి. ఆశైఖరిని మార్చుకొనవచ్చునో పాటియాలా సంస్థానాధీశ్వరుడు శ్వేతపత్రమునకు ప్రతికూలముగనే యుండకొనవలసినది, ఫెడరేషనువిధ్వంసముచే పాటియాలా సంస్థానాధీశ్వరుడు తెలిపిన సంగతులు ఉండవలెనని ఇతరులుకూడ విశ్వసించుచున్నారు. సార్వభౌమునితో సంబంధము విడిపోకుండునట్లుండవలెననియు, కేంద్రప్రభుత్వమున స్థిరమగు ఏర్పాటు అవసరమనియు, సామ్రాజ్య సంస్థానాధీశ్వరుల లాభములను గావాడవలెననియు పాటియాలా రాజుగారు కరుచున్నారు. ఫెడరేషనువలన ఉపయోగములు ఉండవలెననియు అందుచేత శ్వేతపత్రమునకు తాము విముఖులమనియు ఆయన తెలియజేసెను.

ఈనాటిసబ్బులలో ప్రధానమైనది

దిల్బహారుసబ్బు

(రిజిస్టర్డు)

ఉత్కృష్టమైన గుణము, అఖండమైన పరిశుద్ధి, యిందులో చెప్పబడిన శ్రేష్ఠములైన గుణములు, ఈసబ్బును అన్నిరకముల చర్మములకును ఎంతో అనుకూలపరచుచున్నవి. పట్టువలె మృదువై మనోహరించు దీనినురుగు నీకు క్రొత్త యుత్సాహము నిచ్చుటయే గాక నీచర్మమునకు మృదుత్వము నిచ్చి స్నానసుఖమును ఎక్కువ చేయును దీని పరిమళము అతిమనోహరమైనది.



వి పి చార్జి ప్రత్యేకము. వెల 3 బిల్లలుగల పెట్టె ౧కి రూ ౧-౮-౦

కామినియా మంచు

గొప్పచరాలంకారము

ఇది నిర్దోషమైన చర్మవస్తువు దీనితో మర్దనచేయుటవలనచర్మము అద్భుతమైన నునుపుగలిగి మచ్చలులేక అందముగా నుండును ఇది యౌవనప్రకాశమును గనుపింపజేయును. నీచర్మముయొక్క అందమును ఎక్కువచేసికొనుటకు దీనిని ఉపయోగింపుడు



వి పి ప్రత్యేకము వెల బుడ్డి ౧కి ౧౨ అణాలు

సోలు ఏజెంట్లు — ఆంగ్లో యిండియన్ డ్రగ్ అండ్ కెమికల్ అండ్ కో,

28కె జుమ్మామసీదు,పోస్టుబాక్సు నెం 2082, బొంబాయి

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది ప్రకటనరేట్ల వివరములకు — "మేనేజరు గోలకొండపత్రిక" హైదరాబాద, అని వ్రాయుడు

[illegible]

శ్రీకృష్ణాసోపు ఫ్యాక్టరి నిజాంసబ్బు

బహుమతి చీటీలు

[illegible] మా నిజాంసబ్బు డబ్బాలలోను పుడాలలోను క్రింద వ్రాసిన వివరము ప్రకారము బహుమతిచీటీలు ఉంచుచున్నాము [illegible] హైదరాబాదు సికింద్రాబాదు [illegible] నిజాంరాష్ట్రమందంతటను [illegible] హైదరాబాదు సికింద్రాబాదులో చిన్న పెద్ద దుకాణములలో అమ్మబడుచున్నది వెల [illegible] హైదరాబాదు సికింద్రాబాదు [illegible] లాభకరమయిన [illegible] పోగొట్టరని నమ్ముచున్నాము

బహుమతుల చీటీల వివరము

౧ తరగతి బహుమతిచీటి రూ ౧౦ లు
౨ " " " ౫ లు
౩ " " " ౩ లు
౪ " " " ౨ లు

పయిన్రవ్రాసిన బహుమతిచీటీలు నిజాంసబ్బు [illegible] డబ్బాలలోనయినను పుడాలలోనయినను [illegible] దయచేసి సికింద్రాబాదు మాదుకాణములో తెచ్చియిచ్చిన చీటీలో వ్రాసిన పైకము యివ్వబడును మా నిజాంసబ్బు డబ్బాలపయినను పుడాలపయినను **N S** అనుముద్ర వుండును బాగుగా చూచుకొని ఖరీదుచేయవలయును బహుమతి చీటీలపయిన కాశెరు క్రిష్ణయ్య తెలుగు దస్కతువుండును లేనిచో బహుమతులు యివ్వబడవు

ప్రొప్రైయిటర్సు —

కాశెరు క్రిష్ణయ్య అండ్ బ్రదర్సు.

౧౮౦౦, మహంకాళి గుడివీధి, సికింద్రాబాదు-దక్కన్.

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను

పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము గలిగించును

ఒకబుడ్డి వెల ౧ రూపాయి.
పోస్టుఖర్చులు ౯ అణాలు
ఎల్లచోట్లలందును దొరకును

K. T DONGRE & Co,
GIRGAUM, BOMBAY

దివినస్ అస్యూరెన్సుకంపెనీలిమిటెడ్, ఢిల్లీ.

బ్రాంచి ఆఫీసు—సికింద్రాబాదు

(స్థాపితము 1920)

కొలది సంవత్సరములలోనే కంపెని అద్భుతమగు అభివృద్ధిగాంచినది
మిక్కిలి సౌకర్యమైన, లాభకరమైన, నవీన పద్ధతులు గలవు.
మా పాలిసీలకొరకు త్వరపడుడు
నైజాం రాష్ట్రమంతటను జీతముపైనిగాని కమీషనుపైనిగాని, పనిచేయుటకు
పలుకుబడిగల ఏజంట్లు కావలెను

దరఖాస్తులు యీక్రింది వారికి పంపుడు —

జి. సత్యనారాయణ
రిప్రజెంటేటివ్
సికింద్రాబాద్

చావలి శేషయ్యపంతులు
బ్రాంచి మేనేజరు
బ్రాంచి ఆఫీసు, మార్కెటుస్ట్రీటు, సికింద్రాబాదు.

REG No N. 45

Reg No. M 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.